# 4

# ప్రవచన గ్రంథాలు

*ప్రారంభమునకు: పాత నిబంధనలోని ప్రవచన గ్రంథాలలో మరింత సమాచారం, సందర్భాలు గల పదిహేను పుస్తకాలున్నాయి. ఏ ప్రవక్త ఎప్పుడు, ఎవరికి ప్రవచనం అందించాడన్న విషయం పట్టికలో ఉంది. ఒక వాక్యభాగాన్ని అర్థం చేసుకోవాలంటే, దేవుడు ఆ ప్రవక్తకు ఆ సందేశాన్ని ఎందుకు యిచ్చాడని చూడాలి.*

## పరిచయం

ఇంగ్లీషు పాత నిబంధనలో యెషయానుండి మలాకీ గ్రంథం వరకు ఉన్న గ్రంథాలను ప్రవచన గ్రంథాలుగా పిలుస్తున్నారు. ఈ మూడు భాగాలలోని ఐదు గ్రంథాలు (యెషయా, యిర్మీయా, విలాపవాక్యములు, యెహెజ్కేలు మరియు దానియేలు గ్రంథాలు) "పెద్ద ప్రవక్తల" గ్రంథాలుగా పిలువబడుచున్నాయి మరియు మిగిలిన పన్నెండు గ్రంథాలు (హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా మరియు మలాకీ గ్రంథాలు) "చిన్న ప్రవక్తలుగా" పిలువబడుతున్నాయి. ఈ గ్రంథాలలోని పెద్ద, చిన్న అనే తేడా వాటి ప్రాముఖ్యతను బట్టి గాక వాటి దీర్ఘతను బట్టి ఉంటుంది. "చిన్న ప్రవక్త" కంటె "పెద్ద ప్రవక్తల" గ్రంథాల సమాచారం ఎక్కువగా ఉంటుంది.[1]

### ప్రవక్తల పని

ఈ పుస్తకాలను అర్థం చేసుకోవాలంటే, మనం ప్రవక్తల పనిని అర్థం చేసుకోవాలి. పాత నిబంధన కాలంలో ప్రవక్తలు ఇశ్రాయేలులో పనిచేసేవారు. విభిన్న ప్రవక్తల పని చరిత్ర గ్రంథాలలో చెప్పబడింది.[2] ప్రవక్తలను సూచించే పదాలు అనేకం ఇయ్యబడ్డాయి. "ప్రవక్త" (1 సమూయేలు 3:20), "దీర్ఘదర్శి" (1 సమూయేలు 9:9), "దైవజనుడు" (1 సమూయేలు 2:27), మరియు "కావలివాడు" (యెహెజ్కేలు 3:17). "నా సేవకులైన ప్రవక్తలు" అని దేవుడు వీరి గురించి చెప్పాడు (2 రాజులు 17:13; యిర్మీయా 26:5, 19; యెహెజ్కేలు 38:17; జెకర్యా 1:6). ఈ పదాలను బట్టి ప్రవక్తల యొక్క పని దేవునినుండి సందేశాన్ని పొంది ప్రజలకు ఆయన తరపున సందేశాన్నివ్వడం అని అర్థమవుతుంది. ప్రవక్తలు దేవుని ప్రతినిధులుగా నుండుటకు ఆయనచేత ప్రత్యేకంగా పిలువబడినవారు.[3] ఇంకా చెప్పాలంటే ప్రవక్త దేవుని "నోరుగా" ఉన్నాడు (నిర్గమకాండము 4:16; 7:1, 2) – దేవుడు తన ప్రజలకు సందేశాన్నివ్వడానికి ఆయన యొక్క సాధనం వీరు.

కాబట్టి, పాత నిబంధన ప్రవచనం అంటే, అది భవిష్యత్తును గురించిన ప్రవచనం అని లేదా ప్రవక్త అంటే, భవిష్యవాణి పలికేవాడు అని తప్పుగా అనుకోకూడదు. అలాగాకుండా ప్రవక్త అంటే దేవుని వాక్యాన్ని చెప్పే "సత్యవాణి." అతడు దేవుని వాక్యాన్ని ప్రజలకు చెప్పేవాడు. అతడి కాలంలో అతడే బోధకుడు, ప్రాముఖ్యంగా, తన ప్రజల నిమిత్తం సందేశాన్నిచ్చేవాడు.

ప్రవక్తలు సహజంగా వారి పరిస్థితులను గురించి దేవుని ప్రజలతో మాట్లాడుతారు. వారు వాక్య ప్రకటనలో విధేయత మరియు అవిధేయతల ఫలితాలు ఉంటాయి. అలాగే, ప్రవక్తలు భవిష్యత్తును కూడా చెప్పేవారు. కొన్నిసార్లు సహజదూర భవిష్యత్తును గురించిన వివరాలను కూడా యిచ్చేవారు. ఉదాహరణకు, క్రొత్త నిబంధనలో రాబోవు మెస్సీయా, ఆయన రాజ్యమును గురించిన పాత నిబంధన ప్రవచనములున్నాయి.

ప్రవక్తలు ప్రాథమికంగా ఇశ్రాయేలును ఉద్దేశించి ప్రవచనాలు చెప్పినాగాని, వారి గ్రంథాలలో ఇతర దేశములను గురించిన సమాచారం కూడ ఉంది. ప్రవక్తలు దేవుని ప్రజలకు ఆయన సందేశాన్నందించేవారు కాబట్టి వారు దేశమంతటి గురించి సందేశమిచ్చేవారు. ఇందునుబట్టి వారు దేశ రాజకీయ వ్యవహారాల్లో, సలహాలివ్వడంలోనూ, రాజులను హెచ్చరించడంలోనూ వారు కల్పించుకునేవారు.

అలాగే ఇశ్రాయేలులో అబద్ధ ప్రవక్తలు బయలుదేరారు. వీరిలో కొందరు అన్యదేవతలకు ప్రతినిధులుగా ఉంటుండగా కొందరు ప్రభువు పక్షానే మాట్లాడుతున్నామని అసత్యం చెప్పేవారు.[4] అబద్ధ ప్రవక్తలను యిలా గుర్తించవచ్చు:

1. అబద్ధ ప్రవక్తలు యొక్క సందేశం, స్పష్టంగా, శ్రోతలకు అనుకూలంగా ఉంటుంది. ఇదే తేడా రాజైన ఆహాజు యుద్ధంలో మరణించుటకు ముందు మీకాయా మరియు ఇతర నాల్గువందలమంది ప్రవక్తల సందేశంలో కనబడుతుంది (1 రాజుల 22:6–28ఎ).

2. అబద్ధ ప్రవక్త ప్రవచనం లేదా అతని “సూచనలు” నెరవేరవు (ద్వితీయోపదేశకాండము 18:18–22; నిర్గమకాండము 4:8 చూడుము).

3. అబద్ధ ప్రవక్తల సందేశం కొన్నిసార్లు అన్య దేవత పేరుమీద ఉంటుంది. ఇంతకు ముందు చెప్పబడిన దేవుని వాక్కుకు వ్యతిరేకంగా అతని సందేశం ఉంటే అతడు అబద్ధ ప్రవక్తే. (ద్వితీయోపదేశకాండము 13.1–3 చూడుము.)

## ప్రవక్తల సందేశం

ప్రవక్తల సందేశంలో ఐదు స్థూల అంశములు కనబడతాయి: (1) చరిత్రయంతటికిని దేవుడే పరిపాలకుడు, (2) దేవునితో సరియైన సంబంధం కలిగియుండవలసిన ఆవశ్యకత, (3) మతం మరియు సమాజం యొక్క నైతిక పునాది, (4) తీర్పు మరియు నిరీక్షణల సందేశం, (5) మెస్సీయా యొక్క రాజ్యం.[5] ప్రవక్తల సందేశమును గురించిన వివరణాత్మక విషయాలు క్రింద ఇయ్యబడ్డాయి:

I. “యెహోవా సెలవిచ్చిన మాట ఇదే.” (యెషయా 1:11; యిర్మీయా 1:8–9; యెహెజ్కేలు 13:1; ఆమోసు 7:14–16; జెఫన్యా 1:1.)

II. “ ‘నాశనం కలుగబోతుందని’ యెహోవా సెలవిచ్చుచున్నాడు.”

A. ఈ విషయం అనేకమంది ప్రవక్తల చేత చెప్పబడింది. (యిర్మీయా 7:15; హోషేయ 1:4; ఆమోసు 7:11 చూడుము.)

B. రాబోవు నాశన దినము ఒక్కోసారి “యెహోవా దినముగా” పిలువ బడింది. (యెషయా 13:6, 9; యిర్మీయా 46:10; జెఫన్యా 1:14–16 చూడుము.)

C. పాపమును బట్టియే నాశనమును కలుగుతుంది (ప్రత్యేకించి సామాజిక అన్యాయం, విగ్రహారాధన వంటి పాపములు). (యిర్మీయా 7:9; హోషేయ

4:1–19; మీకా 1:3–5; 2:1, 2 చూడుము.)

D. ఇతర దేశాలు నాశనమును కలుగజేసేవి అయినా, దేవుడు తన ప్రజలను శిక్షించడానికి వారిని ఆయుధంగా వాడుకున్నాడు. (యిర్మీయా 27:5, 6 చూడుము.)

E. దేవుడు దేశమును శిక్షించినప్పుడు, అందులోనివారు తమ పాపములకు తామే బాధ్యులు. (యెహెజ్కేలు 18:20 చూడుము.)

F. ఇశ్రాయేలు యొక్క ఔనత్యం ఆ దేశపు అవిధేయులను వారి నాశనంనుండి కాపాడదు. (యిర్మీయా 7:4 చూడుము.)

III. "పశ్చాత్తాపపడి, నీతిగా జీవించండి" అని యెహోవా సెలవిచుచ్చున్నాడు.

A. పశ్చాత్తాపం ఎంతో అవసరం. (యెషయా 1:16–20; యిర్మీయా 26:13; యోవేలు 2:12–14; ఆమోసు 5:4–7; యోనా; జెఫన్యా 2:3.)

B. ఈ ఆచార ప్రకారమైనది గాక, నీతియుక్త జీవితం అవసరం. (యెషయా 1:13; ఆమోసు 4:1–5; 5:21–24; మీకా 6:6–8; జెకర్యా 7:8–10.)

IV. "భవిష్యత్తును గురించిన నిరీక్షణ మీకు ఉంది" అని యెహోవా సెలవిచ్చుచున్నాడు.

A. మిగిలిన వారు రక్షింపబడతారు. (ఆమోసు 3:12; మీకా 2:12; 4:6, 7; జెఫన్యా 3:12, 13.)

B. ఇశ్రాయేలు చెరనుండి వచ్చిన తరువాత ఆశీర్వాదములు కలుగుతాయి. (హోషేయ 14:4–7; యోవేలు 3:17; ఆమోసు 9:14, 15; మీకా 7:18–20 చూడుము.)

V. ప్రవక్తలు మెస్సీయా కాలం గురించి కూడ చెప్పారు. (యెషయా 2:2–4; 53; యిర్మీయా 31:31–34; యోవేలు 2:28–32; ఆమోసు 9:11, 12; మీకా 4:1–5.[6])

VI. ప్రవక్తలు సాధారణంగా తమ ప్రజల గురించే సందేశమిచ్చేవారు. (హగ్గయి 1:8; జెకర్యా 1:16; మలాకీ 3:10 చూడుము.)

VII. ప్రవక్తలు యితర దేశాల గురించి కూడా సందేశమిచ్చేవారు. (యెషయా 13–23; యిర్మీయా 46–51; యెహెజ్కేలు 25–32; ఓబద్యా; నహూము; ఆమోసు 1; 2; యోనా చూడుము.)

---

## వారు ఎప్పుడు ప్రవచించారు?[7]

క్రీ.పూ. 8వ శతాబ్దపు ప్రవక్తలు

| | |
|---|---|
| యోవేలు | క్రీ.పూ. 800(?)[8] |
| యోనా | క్రీ.పూ. 780 |
| హోషేయ | క్రీ.పూ. 745 |
| ఆమోసు | క్రీ.పూ. 760 |
| యెషయా | క్రీ.పూ. 740-680 |
| మీకా | క్రీ.పూ. 735 |

### క్రీ.పూ. 7వ శతాబ్దపు ప్రవక్తలు

| | |
|---|---|
| నహూము | క్రీ.పూ. 625-612 |
| జెఫన్యా | క్రీ.పూ. 630-622 |
| యిర్మీయా | క్రీ.పూ. 627-584 |
| హబక్కూకు | క్రీ.పూ. 608 |

### చెరకాలపు ప్రవక్తలు

| | |
|---|---|
| దానియేలు | క్రీ.పూ. 605-530 |
| యెహెజ్కేలు | క్రీ.పూ. 593-570 |
| ఓబద్యా | క్రీ.పూ. 586-585[9] |

### చెర తరువాత ప్రవక్తలు

| | |
|---|---|
| హగ్గయి | క్రీ.పూ. 520 |
| జెకర్యా | క్రీ.పూ. 520-518 |
| మలాకీ | క్రీ.పూ. 435. |

## వారు ఎవరికి ప్రవచించారు?

| *చరిత్ర కాలంట* | *ప్రవక్త* | *ఎవరికి?* |
|---|---|---|
| రాజ్య విభజన కాలం | యోవేలు | యూదా |
| | యోనా | |
| | హోషేయ | ఇశ్రాయేలు |
| | ఆమోసు | యిరువరికి |
| | యెషయా | యూదా |
| | మీకా | యిరువరికి |
| యూదా రాజ్యం మాత్రమే | నహూము | |
| | జెఫన్యా | యూదా |
| | యిర్మీయా | యూదా |
| | హబక్కూకు | యూదా |
| చెర కాలం | దానియేలు | |
| | యెహెజ్కేలు | |
| | ఓబద్యా | |
| | (విలాపవాక్యములు) | |
| పునరుద్ధరణ కాలం<br>(చెర తరువాత కాలం) | హగ్గయి | |
| | జెకర్యా | |
| | మలాకీ | |

## ప్రవచన గ్రంథాల క్లుప్త సారాంశము

### పెద్ద ప్రవక్తలు

ఐదు పెద్ద ప్రవచన గ్రంథాలకు పరిచయ వివరణ ఇక్కడ ఇయ్యబడింది.

*యెషయా, మెస్సీయానుసార ప్రవక్త.* యెషయా అను పేరుకు "యెహోవాయే రక్షణ" అని అర్థము. ప్రవక్త యెషయా యెరూషలేమునందు యూదా నలుగురు రాజుల కాలంలో ప్రవచించాడు: ఉజ్జీయా (క్రీ.పూ. 783–742), యోతాము (క్రీ.పూ. 742–735), ఆహాజు (క్రీ.పూ, 735–715), మరియు హిజ్కియా (క్రీ.పూ. 715–687). అతడు మనష్షే కాలమునందు మరణించియుండవచ్చునని అభిప్రాయపడుతుంటారు (క్రీ.పూ. 697–642). అతడు దాదాపు 60 సంవత్సరాలపాటు ప్రవచించాడు. అతడు యూదా రాజుతో ప్రత్యేకించి ఆహాజు (యెషయా 7) మరియు హిజ్కియా (యెషయా 36; 37)లతో సన్నిహితసంబంధం కలిగియుండేవాడు. అతని పుస్తకాన్ని రెండుగా విభజించవచ్చు. యెషయా 1–39 ఇది హెచ్చరిక (యూదా మరియు ఇతర దేశములకు); యెషయా 40–66 దేవుని ప్రజలకు ఆదరణను యిస్తుంది. ప్రవచన గ్రంథాలన్నిటికంటే ఈ గ్రంథంలోనే మెస్సీయను గురించిన అధిక ప్రవచనాలు కనబడతాయి (చూడుము యెషయా 53).

*యిర్మీయా, విలాప ప్రవక్త.* అనాతోతులో యాజకుడైన హిల్కీయ కుమారుడు యిర్మీయా. ఇతడు క్రీ.పూ. 627 నుండి 587 వరకు దాదాపు నలభై సంవత్సరాలు ప్రవచించాడు. ఇతడు ఐదుగురు రాజుల కాలంలో ప్రవచించాడు. యోషీయా (క్రీ.పూ. 640–609), యహోయాకీము (క్రీ.పూ. 609–598), యెహోయాకీను (క్రీ.పూ. 598) మరియు సిద్కియా (క్రీ.పూ. 598–587). అతని ప్రజలు బబులోనీయులచేత దాడిచేయబడి, నాశనం చేయబడిన కాలంలో అతడు పనిచేశాడు. యూదా బబులనీయులచేత చివరిసారిగా నాశనం చేయబడినప్పుడు అతడు మతపర యూదులతో ఐగుప్తుకు కొనిపోబడ్డాడు, యవ్వన వయస్సులోనే ప్రవక్తగా పిలువబడిన, ఇతడు స్వంత జనులు తిరస్కారానికి గురయ్యాడు. యెరూషలేము నాశనమును చూసి ఇతడు విలపించినందుకు "విలాప ప్రవక్తగా" పిలువబడ్డాడు (యిర్మీయా 9:1) అతడు ఇచ్చిన సందేశంలో ఐదు అంశాలున్నాయి: (1) యూదా మీదికి తీర్పు రాబోతుంది. బబులోనీయులచేత ఇది నాశనం చేయబడుతుంది. తరువాత బబులోను నాశనం చేయబడుతుంది. (2) యూదా నాశనమునకు దాని పాపములే కారణం. (3) ప్రజలు పశ్చాత్తాపపడాలి. (4) నాశనం కలుగబోతుంది కాబట్టి యూదా తననుతాను బబులోనుకు అప్పగించుకోవాలి. (5) యూదాకు భవిష్యత్తులో నిరీక్షణయుంది. దాని ప్రజలు 70 సంవత్సరాల తరువాత చెరనుండి తిరిగివస్తారు. యిర్మీయా గ్రంథంలో పరిచయం (యిర్మీయా 1), రాజ్య సంఘటనలకు సంబంధించిన ప్రవచనాలు (యిర్మీయా 2–45), ఇతర దేశములకు సంబంధించిన ప్రవచనాలు (యిర్మీయా 46–51), మరియు చివరి మాటలు (యిర్మీయా 52) కనబడతాయి.

*విలాపవాక్యములు, యెరూషలేము అంతమును గురించిన విలాపగీతములు.* హెబ్రీ బైబిల్లో కెతూబీములోని (*Kethubim*లో) మెగిల్లోతేలోని (*megilloth*లో) ఐదు చిన్న గ్రంథాల్లో ఇది కూడా ఒకటి. ఇది యిర్మీయా చేత వ్రాయబడిందని సంప్రదాయం చెప్తుంది. ఇది ప్రలాపగీతములు. యెరూషలేము నాశనమును గురించి వ్రాయబడిన ప్రవచన గీతములు

లేదా వ్యక్తపరచబడిన విషాదము ఇది. కాబట్టి ఈ గ్రంథం యొక్క చరిత్రక నేపథ్యం క్రీ. పూ. 587/586లో బబులోనీయుల యెరూషలేము నాశనం చేయబడడం. గ్రంథంలోని ప్రతి ఐదు అధ్యాయాలు ఒక ప్రత్యేక గీతములో ఉన్నాయి. మొదటి నాలుగు పద్యములు ఛంభాబద్ధ పద్యములు. దీనిలోని చివరి పద్యంకూడా ఛంధోబద్ధమైనదే. ఇందులోని ఇరవై రెండు వచనాలు హెబ్రీ అక్షరములలోని అక్షరములను చూచిస్తున్నాయి.

*యెహెజ్కేలు, దర్శనముల ప్రవక్త.* యెహెజ్కేలు అన్న పేరుకు "దేవుడు బలపరచును" అని అర్థం. ఇతడు బూజీ కుమారుడు, యాజకుడు (యెహెజ్కేలు 1:3). క్రీ.పూ. 597లో యెహోయాకీనుతో పాటు చెరకు కొనబడినవారిలో ఇతడూ ఒకడు (యెహేజ్కేలు 33:21; 40:1). ఇతడు బబులోనులో బందీలతోపాటు జీవించాడు. అక్కడినుండి అతడు బుబులోను చెరలోనున్నవారికే గాకుండా, యూదాలోనున్న యూదులకు కూడా ప్రవచించాడు. అతని ప్రవచనాలు క్రీ.పూ. 593 నుండి క్రీ.పూ. 570 వరకు చెప్పబడ్డాయి. యెహెజ్కేలు గ్రంథాన్ని మూడు భాగాలుగా విభజింపవచ్చు: (1) యెరూషలేము నాశనం కావడానికి ముందు: *యూదా మీద తీర్పు* (యెహెజ్కేలు 1–24); (2) దాడి మరియు నాశనం సమయంలో: *దేశములను గురించిన ప్రవచనములు* (యెహెజ్కేలు 25–32); మరియు (3) నాశనం తరువాత: యూదా ఓదార్పు (యెహెజ్కేలు 33–48). ప్రవక్తగా అతని మొదటి ఉద్దేశం అపరిమిత నిరాశావాదాన్ని ఖండించడం. అదే అతన్ని ఆదరణ బోధకుడిని చేసింది. యెహెజ్కేలు ప్రవచనాలు దర్శనాల ద్వారా ఇయ్యబడ్డాయి (యెహెజ్కేలు 1; 37–39 చూడుము) అలాగే అతని దృశ్య సాధనాల ద్వారా ప్రవచనం వివరంగా చెప్పబడింది.

*దానియేలు, చెర ప్రవక్త.* దానియేలు పాత నిబంధన ప్రవక్తగా చెప్పబడలేదు గాని, క్రొత్త నిబంధన ప్రవక్తగా చెప్పబడ్డాడు (మత్తయి 24:15). క్రీ.పూ. 600 ముందే దానియేలు నెబుకద్నెజరుచేత యూదానుండి బబులోనుకు చెరపట్టబడ్డాడు. అక్కడే అతడు జీవించాడు. హెబ్రీ బైబిల్లో దానియేలు గ్రంథం లేఖనాలలో కనబడుతుంది (*Kethubim*లో). దానియేలు దేవునికి నమ్మకమైనవాడై దేవునిచే ఆశీర్వదింపబడి వృద్ధిచెందిన విధము, బబులోను రాజ్యంలో అలాగే తరువాత వచ్చిన పారసీక రాజుల కాలంలోనూ అతడు రాజ్యపాలనలోకి వచ్చిన విధమును ఈ గ్రంథంలో చూస్తాము. నైతిక హెచ్చరికలు తక్కువగా కనబడే ఈ ప్రవచన గ్రంథంలో రెండు భాగాలున్నాయి: చారిత్రక భాగం (దానియేలు 1–6) మరియు దర్శన భాగం (దానియేలు 7–12). అపొక్లిప్టిక్ దర్శనాల ముఖ్య సారాంశమును యిస్తుంది. దేవుని రాజ్యం నిరంతరం నిలుచును, భూ రాజులు నాశనమగు కాలం రాబోతుందని యూదులను నమ్మించుట గ్రంథము యొక్క ఉద్దేశం.[10] వారు దేవునికి నమ్మకస్తులైయుంటే కష్ట సమయంలో దేవుడు వారితో కూడా ఉంటాడని వారు అర్థంచేసుకునేందుకు ఈ గ్రంథం ఉపకరించడం కూడా దాని ఉద్దేశం.

### చిన్న ప్రవక్తలు

పన్నెండు చిన్న ప్రవక్తల గ్రంథాల సారాంశము క్లుప్తంగా ఈ క్రింద ఇయ్యబడింది.

*హోషేయ,* ఈ పేరుకు "రక్షణ" అని అర్థము. ఇతడు క్రీ.పూ. 8వ శతాబ్దంలో ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలీయులకు వారి పాపములను గురించి ఖండిస్తూ ప్రవచించాడు. దేవుని ఆజ్ఞననుసరించి, వ్యభిచారియైన గోమెరను వివాహమాడి, ఇశ్రాయేలు దేవుని పట్ల చూపించిన

అవిశ్వాస్యతకు సూచనగా ఆమె వెళ్ళినాగాని తిరిగి తెచ్చుకున్నాడు.

*యోవేలు,* యూదా వారి అపనమ్మకత్వమును బట్టి యూదా మిడతల తెగులును ఎదుర్కొంటుందని యోవేలు వివరిస్తున్నాడు. అలాగే అతడు పరిశుద్ధాత్మని రాకను గురించి ప్రవచించాడు (2:28-32). అది అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయంలో పెంతెకొస్తు దినాన నెరవేరింది. యోవేలు గ్రంథం క్రీ.పూ. 9వ శతాబ్దంలో వ్రాయబడిందని చెప్పబడుతున్నా దీని తేదీ గురించి పండితులు ఖచ్చితంగా చెప్పలేదు. "యోవేలు" అనగా "యెహోవాయే దేవుడు" అని అర్థం.

*ఆమోసు,* ఈ పేరుకు "భారము" అని అర్థము. ఇతడు యూదాలో పశువుల కాపరిగా ఉండేవాడు. ఇతడు క్రీ.పూ. 8వ శతాబ్దంలో ఉత్తర రాజ్యపువారికి ప్రవచించడానికి పంపబడ్డాడు. ఇశ్రాయేలు నాశనం గురించి సందేశమిస్తూ, ప్రజల పాపాలను గురించి వారిని ఖండించాడు.

*ఓబద్యా,* దేవుని ప్రజలపట్ల ఎదోము వారి అమర్యాదనుబట్టి ఓబద్యా ఎదోమును ఖండించాడు. ఈ గ్రంథంలో ఒక్క అధ్యాయము కనబడుతుంది. ఈ గ్రంథం క్రీ.పూ. 587/586లో బబులోను యూదాను జయించిన సమయంలో వ్రాయబడినట్లుగా చెప్తారు. అయితే ఇందుకు ఖచ్చిత ఆధారం లేదు. "ఓబద్యా" అంటే "యెహోవా యొక్క సేవకుడు" అని అర్థం.

*యోనా,* ఈ పేరుకు "పావురం" అని అర్థం. క్రీ.పూ. 8వ శతాబ్దం ఆరంభంలో జీవించాడు. నీనెవె ప్రాంతానికి వెళ్ళి ప్రవచనాన్ని అందించమని దేవుడు యోనాను ఆదేశిస్తే, ఇతడు తర్షీషు లేదా స్పెయన్ ప్రాంతమునకు పారిపోయి తుఫానులో చిక్కుకుని, ఓడనుండి సముద్రంలోకి వేయబడి, ఒక తిమింగలంచేత మ్రింగివేయబడ్డాడు. అతడు ప్రార్థించిన తరవాత తీరంలో విసరి వేయబడ్డాడు. అప్పుడతడు నీనెవె వెళ్ళి వారికి నాశనమును ప్రకటించాడు - వారు పశ్చాత్తాపపడగా, దేవుడు తన మనస్సును మార్చుకుని పట్టణమును నాశనము చేయకుండా విడిచిపెట్టాడు. తన నిర్ణయాన్ని బట్టి యోనా సంతోషపడకుండా విచారించాడు. ఈ కథలోని విషయమేమంటే, నీనెవె రక్షణను బట్టి యోనా సంతోషించియుండాల్సింది.

*మీకా* క్రీ.పూ. 8వ శతాబ్దానికి చెందిన ప్రవక్త ఇతడు. అతడు రక్షణ రాజ్యంలోనున్నాగాని, వారి పాపములను బట్టి యూదా, ఇశ్రాయేలును ఖండించాడు. రాబోవు రాజ్యమును గురించి మీకా 4:1-3లోని వాక్యం యెషయా 2:2-4నకు సమాంతరముగా ఉంటుంది. మీకా అను పేరునకు "యెహోవా వంటివాడెవడు?" అని అర్థము.

*నహూము,* దీనికి "ఆదరణ" అని అర్థం. క్రీ.పూ. 7వ శతాబ్దం చివరిలో ఇది వ్రాయ బడింది. ఇతడు నీనెవె నాశనం గురించి ప్రవచించాడు. నీనెవెను దేవుడు ఇంతకు ముందు క్షమించాడు కానీ ప్రజలు ఇంకనూ పాపంలోనేయున్నారు. కాబట్టి ఆ పట్టణాన్నే నాశనం చేయాలని దేవుడు సంకల్పించాడు.

*హబక్కూకు* బబులోను వారిచే యూదా నాశనం చేయబడక ముందు దాని కాలమందే ఇతడు ప్రవచించాడు. అతని గ్రంథం ప్రవక్తకు ప్రజలకు సంబంధించిన కొన్ని ప్రశ్నలను చర్చిస్తుంది. అవి - "భక్తిహీనులను నాశనం చేసి, పరిస్థితులను దేవుడు చక్కదిద్దేందుకు మనం ఎంతకాలం సహించాలి?" మరియు "భక్తిహీన దేశమైన యూదాను నాశనం చేయుటకు మరింత భక్తిహీన దేశమైన బబులోనును దేవుడు ఎందుకు వాడుకున్నాడు?"

*జెఫన్యా,* ఇతడు కూడా యూదా నాశనం కావడానికి కొద్ది కాలం క్రితమే ప్రవచించాడు. ఇతడు "యెహోవా దినము" దేశమునకు రాబోవు నాశనం గురించి అలాగే శేష జనం రక్షింపబడతారని ప్రవచించాడు. "జెఫన్యా" అంటే, "యెహోవా దాచెను" అని అర్థము.

*హగ్గయి,* ఇతని పేరుకు "పండుగ" అని అర్థము. చెర తరువాత ప్రవక్తలలోని ముగ్గురులో ఇతడు ఒకడు. క్రీ.పూ. 6వ శతాబ్దం చివరిలో బబులోను చెరనుండి యూదాకు తిరిగి వచ్చిన వారిని జెకర్యాతో కలిసి ఆలయాన్ని తిరిగి కట్టడంలో ప్రోత్సహించాడు. అతని ప్రవచనం మరింత ఆచరణాత్మకం. ప్రజలు తమ ఇళ్ళ గురించి శ్రద్ధ తీసుకుంటున్నట్లే, వారు దేవుని ఇంటి గురించి శ్రద్ధ వహించాలి.

*జెకర్యా* ఇతడు హగ్గయితో కలిసి దేవాలయాన్ని పునర్నిమించాలనే ఉద్దేశంతో పనిచేసాడు. అయితే, ఇతడు దర్శనముల ద్వారా ఆ పనిని పూర్తిచేయుటకు ప్రజలను ప్రోత్సహించాడు. జెకర్యా అంటే "యెహోవా స్మరించును" అని అర్థం.

*మలాకీ,* ఇతని పేరుకు "నా దూత" అని అర్థము. క్రీ.పూ. 5వ శతాబ్దం చివరిలో యూదులకు ప్రవచించాడు. వారి పాపములు, అపవిత్ర బలులు, అపాత్ర యాజకత్వం, వివాహ ఒప్పందాల అతిక్రమణ, అలాగే దేవునికి ఇవ్వాల్సింది ఇవ్వకుండా దేవున్ని దోచుకోవడం వంటి వాటి విషయమై వారిని ఖండించాడు. మలాకీ చెప్పిన విషయాలు, ఎజ్రా మరియు నెహెమ్యా చెప్పిన విషయాలవంటివి.

## ప్రవచన సాహిత్యాన్ని వ్యాఖ్యానించడం

ప్రవచన గ్రంథాలను సరిగ్గా వ్యాఖ్యానించడం కుదరదు. ప్రవచన గ్రంథాలను అర్థం చేసుకోవడంలోనున్న కష్టమునకు ఎన్నో కారణాలున్నాయి. (1) ప్రవక్తలు భవిష్యత్తు సంఘటనలను ప్రవచిస్తారన్న విషయాన్ని ప్రజలు గుర్తించలేక పోయారు. ఆ విషయాలు మనకు ఇంకనూ భవిష్యత్తు విషయాలు కానవసరంలేదు. (2) ప్రవక్తలు దేవుని ప్రతినిధులన్న విషయాన్ని పాఠకులు గుర్తించలేదు. వారికి భవిష్యత్తు చెప్పే వారిగా చూశారే కానీ వారిని ముందు హెచ్చరిక చేసేవారిగా చూడలేదు. (3) వ్యక్తిగత ప్రవక్తలను అర్థం చేసుకోవడం కష్టం. ఎందుకంటే, వారు మాట్లాడుతున్న చారిత్రక సందర్భమును గుర్తించడం కష్టం. (4) ప్రవచన గ్రంథాల రూపం అనేక సందర్భాలలో ప్రవచనములు పద్యరూపంలో వ్రాయబడ్డాయి గనుక వాటిని వ్యాఖ్యానించడం కష్టం.

ప్రవక్తలు చెప్పిన విషయాలను చదవడం, అర్థం చేసుకోవడంలో ఎంతో విలువ ఉంది. అన్నిటికంటే ముఖ్యముగా వారి సందేశం దేవునినుండి వచ్చినది (హెబ్రీయులకు 1:1, 2). దేవుడు ప్రేరేపించినది ఎంతో చదువదగ్గది. వారు మెస్సీయా గురించి, ఆయన కాలం గురించి చెప్తున్నారు కాబట్టి దేవుడు పంపించిన క్రీస్తును గురించి నేర్చుకోవడం కోసం మనం వాటిని చదవాలి.

*ఈ గ్రంథాలను చదవడంలో మనకు కనిపించే ఒక కారణం, ప్రవక్తలు చెప్పిన విషయాలు అనేకం ఈనాటి దేవుని ప్రజలకు అన్వయించబడతాయి.* ఎందుకు? (1) పాత నిబంధన కాలంలో ఇశ్రాయేలీయులకున్నట్లే క్రైస్తవులు దేవునితో సంబంధం కలిగియున్నారు (నిర్గమకాండము 19:5, 6 మరియు 1 పేతురు 2:9, 10 పోల్చి చూడుము). (2) దేవుడు మారడు. అలాగే ఆయన మానవులతో వ్యవహరించే సూత్రాలు కూడా మారవు. (3) పాత

నిబంధనలోని నైతిక ప్రమాణాలు క్రొత్త నిబంధనలోని వాటికంటే ఎంతో విభిన్నంగా కనిపించవు. ప్రవక్తలు ఇశ్రాయేలీయులను పాత నిబంధన యొక్క దైవిక ప్రమాణాలకు అనుగుణంగా జీవించమని కోరారు కాబట్టి, వారు చెప్పిన ఎన్నో విషయాలు ఈనాటికీ క్రైస్తవులకు వర్తిస్తాయి.

ప్రవక్తల లేఖనాలను మనం ఎలా వ్యాఖ్యానించాలి? ఈ సూచనలు ఉపయుక్తంగా ఉంటాయి.[11]

**1. ప్రవక్తల పాత్రను అర్థం చేసుకోండి**

ప్రవక్తల రచనలను అర్థం చేసుకోవాలంటే, మనం కొన్ని సత్యాలను గ్రహించాలి. (1) ప్రవక్తలు దేవుని నుండి మాట్లాడుతారు (హెబ్రీయులకు 1:1, 2; 2 పేతురు 1:20, 21). (2) ప్రవక్తల పని ఏమంటే, దేవుని ప్రజలు దేవునితో చేసుకున్న నిబంధనకు కట్టుబడి యుండాలని కోరడం అలాగే వారు దాన్ని అతిక్రమిస్తే, కలిగే ఫలితాలను బట్టి వారిని హెచ్చరించడం.[12] (3) ప్రవక్తలు వారి కాలమును గురించిన సందేశాన్ని చెప్పేవారు. కాబట్టి మనం ఏ వ్యాఖ్యానం చేసినా, అది ఆదిమ పాఠకులకు సంబంధించిలేకుంటే అది తప్పు.

**2. వాక్యభాగాన్ని దాని సందర్భంలోనే పరిశీలించాలి**

*ప్రవచన నేపథ్యాన్ని చూడండి.* ప్రతి ప్రవక్త కూడ ఒక చరిత్రకాల నేపథ్యంలోనే ప్రవచించాడు. ఒక ప్రవచనాన్ని అర్థం చేసుకోవాలంటే, ఆ ప్రవచన నేపథ్యాన్ని మనం గుర్తించాలి. ప్రవక్త ఎప్పుడు జీవించియున్నాడు, అతని కాలంలోని పరిస్థితులు ఏమిటో మనం గుర్తించాలి. తరువాత ప్రత్యేకించి, ఎటువంటి సందర్భంలో గ్రంథంలోని ప్రవచనం ఎప్పుడు చెప్పబడిందో చూడాలి.

*గ్రంథంలోని విషయాన్ని చూడండి.* ఒక గ్రంథం యొక్క ప్రాథమిక సందేశం లేదా ఉద్దేశాన్ని చూసిన తరువాత, ఆ గ్రంథ నిర్మాణాన్ని పరిశీలించాలి. తరువాత గ్రంథంలోని ఒక నిర్దిష్ట వాక్యభాగాన్ని ఎన్నుకుని "ఈ వాక్యంలో ఎవరు మాట్లాడుతున్నారు? ఎవరితో? దేనిగురించి? ఏ ఉద్దేశంతో ...?" అని ప్రశ్నించాలి. అలాగు ప్రత్యేకించి, ఈ వాక్యభాగం యొక్క వ్యాఖ్యానం గ్రంథ స్థూల ఉద్దేశానికి ఏవిధంగా సంబంధించి ఉందో చూడాలి.

*సందేశ ఉద్దేశాన్ని గుర్తించండి.* ఇక్కడ అడుగదగిన కొన్ని ప్రశ్నలేమంటే, "ప్రవచనం ఎందుకు ఇయ్యబడింది?"; "ఈ ప్రవచనం దేవుడు నెరవేర్చాలనుకున్న ఉద్దేశం ఏమిటి?"; మరియు "దీన్ని ఆదిమ పాఠకులు లేదా గ్రహీతలు ఎలా అర్థం చేసుకున్నారు?" ప్రవచనం యొక్క ఆదిమ ఉద్దేశాన్ని మనం తీవ్రంగా అర్థంచేసుకోకూడదు. ఒక సందర్భంలో ఆమోసు దేవుని సందేశాన్ని యిలా అందించాడు: "బేతేలునకు వచ్చి తిరుగుబాటు చేయుడి, ... ప్రతి ప్రాతఃకాలమున బలులు తెచ్చి మూడేసి దినముల కొకసారి దశమ భాగములను తెచ్చి అర్పించుడి ... ఇశ్రాయేలీయులారా, ఈలాగున చేయుట మీకిష్టమైయున్నది" (ఆమోసు 4:4, 5). ఈ మాటలు నిందారోపణ మాటలు (వీరి బలులను గురించి దేవుని మాటలను 5:21–24లో చూడుము). మనం ఆమోసు 4:4, 5 వాక్య భాగం యొక్క ఉద్దేశాన్ని గ్రహించలేకపోతే దాన్ని తప్పుగా వ్యాఖ్యానించిన వారమవుతాము.

వాక్యభాగం యొక్క ఉద్దేశాన్ని మనస్సులో ఉంచుకోకపోతే, వాక్యభాగాన్ని సందర్భమునకు

భిన్నంగా వ్యాఖ్యానించి తప్పుడు అర్థాన్ని అందించినవారమవుతాము. "స్వరమండలముతో కలిసి పిచ్చిపాటలు పాడుచు, దావీదువలెనే వాయించు వాద్యములను కల్పించుకొందురు" అని ఆమోసు 6:5 చెప్తుంది. దీనినే KJV యిలా చెప్తుంది: "స్వరమండలముతో కలిసి పిచ్చి పాటలు పాడుచు దావీదు వలెనే వాయించు వాద్యములను కల్పించుకుందురు." అయితే దీన్ని ఆధారం చేసుకుని ఆరాధనలో వాద్యములను వాయించడం తప్పు అని కొందరు వాదిస్తారు.[13] అయితే దీని సందర్భం ఆరాధన గురించి చెప్పడం లేదు. ధనవంతులైన ఇశ్రాయేలీయుల పాలనలోనే ఉంది, ఇశ్రాయేలు నాశనాన్ని పట్టించుకోవడంలేదన్నది దీని ఉద్దేశం (ఆమోసు 6:6). ఇక్కడ చెప్పబడిన సంగీతం ఆరాధన సంబంధమైనది కాదు గాని, వివాదముకొరకు సాటించబడేది.

నిశితంగా పరిశీలించాల్సిన మరో వాక్యభాగం యెషయా 62:2బిలో కనబడుతుంది, "రాజులందరు నీ మహిమను చూచెదరు. యెహోవా నియమింపబోవు క్రొత్తపేరు నీకు పెట్టబడును" ఈ వాక్యం మెస్సీయా సంబంధితమైనదని, ఆయన శిష్యులు "క్రైస్తవులు" అని పిలువబడినప్పుడు ఇది నెరవేరిందని మనం అనుకుంటాము. అయితే ప్రవక్త మెస్సీయాను గురించి చెప్పడం లేదు. అతడు యెరూషలేమును గురించి చెప్తున్నాడు (యెషయా 62:1). అది విడువబడినదిగా (4 వచనం) పిలువబడినను, దేవుడు దాని గురించి "ఆనందించుచున్నాడు," అది "వివాహితమగును" (4 వచనం). ఇది క్రీస్తు శిష్యుల విషయంలో నెరవేరిందని, ఇది మెస్సీయా సంబంధితమైనదని క్రొత్త నిబంధనలో ఏ ఆనవాలు లేదు.

*ప్రవచన రూపాన్ని మరియు అందులోని కావ్యమును చూడండి.* ప్రవచనములు విభిన్న రకాలుగా చెప్పబడ్డాయి. Gordon D. Fee మరియు Douglas Stuart ప్రవచన వాక్యములను ఐదు రకాలుగా గుర్తించారు: ధర్మశాస్త్ర సంబంధమైనవి, వేదన, హెచ్చరిక, వాగ్దానం, న్యాయసంబంధము మరియు సందేశకుని మాటలు.[14] ప్రవచన రకాన్ని గుర్తించడం ద్వారా దాన్ని అర్థం చేసుకోవడం సులభం. హెబ్రీ కావ్య సాహిత్యములో అన్వయించదగిన సూత్రములు ప్రవక్తల కావ్య సాహిత్యమునకు కూడా వర్తిస్తాయి.

*వాక్య భాగంలోని పదాలను గుర్తించండి.* ప్రవచన వాక్యములోని ఎక్కువభాగం కావ్య రూపంలో ఉంది కాబట్టి ఇంతకు ముందు కావ్య సాహిత్యంలో నేర్చుకున్న విషయాలు ఇక్కడ వర్తిస్తాయి. ఇందులోని కావ్య సాహిత్యంలో అలంకార భాష ఎక్కువగా కనబడుతుంది. యెషయా 11:6-9 మెస్సీయా రాజ్యం గురించి చెప్తుంది, "తోడేలు గొఱ్ఱెపిల్లయొద్ద వాసము చేయును ... పాలుకుడుచు పిల్ల నాగుపాము పుట్టయొద్ద ఆట్లాడును. మిడినాగు పుట్టమీద పాలువిడిచినపిల్ల తన చెయ్యిచాచును." ఈ వాక్యమును అక్షరార్థముగా తీసుకోకూడదు. మెస్సీయా యొక్క రాజ్యములో ఒకదానికొకటి శత్రువుగా ఉన్నవి. వైషమ్యాలు మరచి సమాధానముతో నుంటాయని దేవుడు యెషయా ద్వారా చెప్తున్నాడు, "భాషాను ఆవులు" (ఆమెసు 4:1) అనేవి ధనవంతులు, సోమరులు స్వార్థపరులు అయిన భార్యలు పేద ప్రజలను అణగద్రొక్కడాన్ని వివరించుటకు వాడబడిన అలంకార పదం. అలాగే దేవుడు ఇశ్రాయేలు "మంటలోనుండి తీయబడిన కొరవిగా" పోల్చాడు [NIV] (4:11). అంటే, ఈ ప్రజలు పూర్తి నాశనం నుండి తప్పించబడినవారు. వ్యాఖ్యానించునప్పుడు ఏదైనా వాక్య భాగం అలంకార రూపంలో ఉన్నట్లయితే దానిని అక్షరార్థముగా తీసుకోవడం కూడదు.

**3. ప్రవచన నెరవేర్పును గురించిన ప్రశ్నలను చూడండి**

ప్రవక్తలు యిచ్చిన సందేశం సాధారణంగా తామున్న కాలానికి చెందినది కాబట్టి కొన్నిసార్లు, వారి పదాలు వారు చెప్తున్న సమస్యలను గురించే చెప్తాయి. అనేక వాక్యభాగాలు భవిష్యత్తులో నెరవేరబోయే ప్రవచనానికి సంబంధించియుంటాయి. మనం వాటిని ఎలా వ్యాఖ్యానించాలి?

(1) *ప్రవచనంలో భవిష్యత్తును గురించి కూడా ఉంటుందని గుర్తించండి.* దీనికి వ్యతిరేకంగా కొంతమంది పండితులు వాదిస్తున్నా ఇది సత్యము.

(2) *ప్రవక్తలు మెస్సీయాను గురించి రాబోవు ఆయన రాజ్యమును గురించి కూడా ప్రవచించారని గుర్తుంచుకోండి* (అపొస్తలుల కార్యములు 3:24–26; రోమీయులకు 1:2). కొన్నిసార్లు, వారు ఏం చెప్పారో వారికి అర్థమయ్యేది కాదు (1 పేతురు 1:10–12 చూడుము). ఒక ప్రవచనం క్రీస్తును లేదా సంఘాన్ని సూచించింది అని గుర్తించేందుకు మనకున్న ఏకైక ఆధారం, అది క్రొత్త నిబంధనలో చెప్పబడడం.

(3) *ప్రవక్తలు ప్రాథమికంగా ఇశ్రాయేలు స్థితిగతులను గురించి అప్పటివారి కాల పరిస్థితులను గురించి మాట్లాడారని గుర్తించండి.* Jack P. Lewis యిలా చెప్తున్నాడు,

> ప్రవక్తలు అష్షూరు, బబులోను చెరగల కాలంలో దీనికి ముందు, తరువాత కాలంలో జీవించారు. నాశమును గురించిన హెచ్చరికలు ఈ సమయంలో నెరవేరాయి. తిరిగిరావడమును గురించిన వాగ్దానం బబులోనునుండి తిరిగిరావడమును గురించినది. చెర తరువాత ప్రజలకు జెకర్యా చెప్తూ వారి పూర్వికుల విషయంలో హెచ్చరికలు నెరవేరాయని చెప్పాడు (జెకర్యా 1:5, 6).[15]

(4) *ప్రవచనం నియామానుసారమైనదని గుర్తుంచుకోండి.* అంటే, ప్రజలు లోబడక దేవుని తరపున ప్రవక్తలు వారికి ఆశీర్వాదాన్ని, లేకపోతే అవిధేయతకు నాశనాన్ని వారికి ప్రవచించారు. ప్రజలు తిరుగుబాటు చేస్తే ఆశీర్వాదం రాదు. ఒకవేళ వారు పశ్చాత్తాపపడితే నాశనం రాదు. యోనా నీనివె నాశనం గురించి ప్రవచించినప్పుడు అతడు పశ్చాత్తాపం గురించి అంతగా చెప్పలేదు – కానీ వారు పశ్చాత్తాపపడినప్పుడు దేవుడు నీనివెను వదిలివేశాడు. నాశనం అనేది నియమానుసారమైనది ఒకవేళ యోనా దాని నియమాలను ప్రకటించకున్నను గాని అది నియమానుసారమైనది! ఒకవేళ ప్రపంచంలో ఆశీర్వాదం మరియు నాశనమునకు సంబంధించిన వాగ్దానములు కనబడకపోయినా, అవి చెప్పబడకపోయినా అందులో కొన్ని నియమాలున్నాయి.

(5) కొన్ని ప్రవచనములు సమీపములోను, సుదూర భవిష్యత్తులోను నెరవేరేవి అని గుర్తుంచుకోండి. యెషయా 7:14లో ఇయ్యబడిన “కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు అను పేరు పెట్టును” అన్న ప్రవచనం ఆహాజు కాలంలోనే నెరవేరవలసియున్నది (యెషయా 7 యొక్క నేపథ్యం చూడండి). ఇది సమీప నెరవేర్పు. అయితే దైవావేశితుడైన మత్తయి ఇది యేసు జనన విషయంలో నెరవేరిందని చెప్తున్నాడు (మత్తయి 1:21). ఇది సుదూర నెరవేర్పు. మెస్సీయా సంబంధిత ప్రవచన విషయంలో అది క్రొత్త నిబంధన కాలంలో నెరవేరిందని చెప్పాలంటే, అది క్రొత్త నిబంధనలో దైవావేశిత గ్రంథకర్త చేత చెప్పబడాలా లేదా ఉదహరింపబడియుండాలి.

(6) *పాత నిబంధనలో క్రీస్తు గురించి చెప్పబడిన పెక్కు ప్రవచనములు ఆయన మొదటి రాక, సంఘ స్థాపన, ఆయన రాజ్య స్థాపనలోనే నెరవేరాయని క్రొత్త నిబంధన బోధిస్తుందని గుర్తుంచుకోండి.* కేవలం కొన్ని మాత్రము మొదటి శతాబ్దం చివరిలో నెరవేర్చబడ్డాయి. "మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీయొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవి" అని యేసు చెప్పారు (లూకా 24:44).

అలాగే "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల ప్రవచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి ఒక పొల్లయినను ఒక సున్నయైను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" అని యేసు అన్నారు (మత్తయి 5:17, 18). ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు, అది ఇంకనూ ఆచరణలోనేయుంటుంది. అయితే క్రొత్త నిబంధనలో కనబడే మరో ఆధారం ప్రకారం ధర్మాశాస్త్రం ఇప్పుడు ఆచరణలో లేదు. కాబట్టి ధర్మశాస్త్రము, ప్రవక్తల ప్రవచనములన్నియు నెరవేరిపోయాయి.

## 4. ముందే వెయ్యి సంవత్సరాల - పరిపాలన (ప్రిమిలియనిజమ్) అను విషయంపై స్థిర అభిప్రాయం కలిగియుండండి

సమస్తము నాశనం కాకముందు క్రీస్తు తిరిగివచ్చి భూమిపై తన రాజ్యమును స్థాపించి వెయ్యి సంవత్సరాలు పాలన చేస్తాడని (ప్రిమిలియనిజమ్) ముందే వెయ్యి సంవత్సరాల పాలనను నమ్మువారు చెప్తారు. వీరు ఈ భావనను క్రొత్త నిబంధన (ప్రకటన 20 మరియు ఇతర వాక్యభాగాలు) నుండే సంగ్రహించినా, వారు ఈ భావనను సమర్థించే అనేక పాత నిబంధన ప్రవచనములను ఉదహరిస్తారు. ఇటువంటి ప్రవచన వాక్యములను ఎలా వ్యాఖ్యానించాలి?

ఇందులోనున్న ఒక సమస్య ఏమంటే పైన చర్చించబడిన సూత్రాలలో ఒకటి రెండు విషయాలను అతిక్రమించకుండా దీనికి పాత నిబంధన ప్రవచనాలకు సంబంధించి చూడడం కొంచెం కష్టము. (1) దీని ఆదిమ పాఠకులకు ఈ భావన సరైన అర్థాన్నివ్వదు. (2) ఇటువంటి స్వభావం ప్రవచన సందేశపు ఉద్దేశాన్ని పరిగణలోకి తీసుకోదు. (3) పాత నిబంధన ప్రవచనాన్ని ముందుగానే వెయ్యి సంవత్సరాల పాలన (ప్రిమిలియనిజమ్) భావనకు అన్వయించి వ్యాఖ్యానించాలన్న క్రొత్త నిబంధన వాక్యభాగం ఏదీలేదు. (4) పాత నిబంధన వాక్య ప్రవచనములను ముందే వెయ్యి సంవత్సరాల పాలన అన్వయించి చూడాలంటే, ఒక వాక్యభాగాన్ని దాని సందర్భం నుండి వేరుతీసి దాన్ని వక్రీకరిస్తేగాని అది సాధ్యంకాదు. ఈ వాదనను సమర్థించే ఒక వ్యక్తి పాత నిబంధన వాక్య భాగాన్ని తీసుకుని అందులో ఒక వాక్యం క్రీస్తు యొక్క మొదటి రాకడను గురించి, మరో వాక్యం క్రీస్తు యొక్క రెండవ రాకడను గురించి (అతని ప్రకారం, ప్రిమిలియనిజమ్ భావన) చెపుతుంది.[16] ఈ రకమైన వ్యాఖ్యానం తీవ్ర అసంబద్ధతను సూచిస్తుంది. (5) ఈ వాదన పాత నిబంధన ప్రవచనములు క్రీస్తు మొదటిరాక మరియు సంఘస్థాపన విషయంలో నెరవేరాయన్న విషయాన్ని విస్మరిస్తుంది.

కాబట్టి ఈ విషయాన్ని సరిగ్గా క్లుప్తీకరించాలంటే, *పాత నిబంధన అంత్యకాలం గురించి చాలా తక్కువగా చెప్పినందున అలాగే అంతము ముందు రావడం ఈ లోకంలో*

*స్థాపించబడడం గురించి అసలేమి చెప్పలేదని చెప్పడం యుక్తము.*

## ముగింపు

ప్రవక్తల సందేశాలను ఈ దినాన ఎలా అన్వయించవచ్చు? వీరు ఇశ్రాయేలు విషయంలో చెప్పారు కాబట్టి ఆ ప్రవక్తలు ఆత్మీయ ఇశ్రాయేలను సంఘ విషయంలో చెప్పే విషయాలను చూడాలి. ప్రవక్తల సందేశాల్లో కొన్ని అర్థం చేసుకోవడానికి కష్టంగానున్నా, దేవునికి చూపే విధేయత విషయంలో అవి క్లిష్టంగా ఉండవు. ఆ సందేశాన్ని ఈనాటి ప్రజలందరూ వినాలి.

---

సూచనలు

[1]హెబ్రీ బైబిల్లో, ప్రవక్తల గ్రంథాలు *n^ebi'im*లో తొలి ప్రవక్తలు (నాల్గు గ్రంథాలు – యెహోషువ, న్యాయాధిపతులు, సమూయేలు, రాజులు) మరియు తరువాత ప్రవక్తలు (నాల్గు గ్రంథాలు – యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు, మరియు పన్నెండు [చిన్న ప్రవక్తలు] ఉన్నాయి). విలాపవాక్యములు మరియు దానియేలు గ్రంథాలు హెబ్రీ బైబిల్లో *Kethubim*లో ఇయ్యబడ్డాయి. [2]ప్రవక్తల గ్రంథాలలో చరిత్ర గ్రంథాలు హెబ్రీ బైబిల్లో *Kethubim*లో ఇయ్యబడ్డాయి. [3]ప్రవక్తల పిలుపును గురించి వీటిని చూడండి: యెషయా పిలుపు (యెషయా), యిర్మీయా (యిర్మీయా 1:4–19) మరియు యెహెజ్కేలు (యెహెజ్కేలు 1–3). అలాగే మోషే పిలుపు (నిర్గమకాండము 3; 4), సమూయేలు (1 సమూయేలు 3) మరియు ఆమోసు (ఆమోసు 7:10–17) ల పిలుపును కూడా చూడండి. [4]ద్వితీయోపదేశకాండము 18:20లో రెండు రకాల అబద్ధ ప్రవక్తలు చెప్పబడ్డారు. 1 రాజులు 18లోని బయలు ప్రవక్తలు ఒక రకపు అబద్ధ ప్రవక్తలుకాగా, 1 రాజులు 22లోని మీకాయాను ఎదురించిన ప్రవక్తలు మరో రకపు అబద్ధ ప్రవక్తలు. వారు యెహోవా నామంలో ప్రవచిస్తున్నామని చెప్తున్నారు (1 రాజులు 22:11 చూడుము). [5]David Alexander and Pat Alexander, eds, *Eerdmans' Handbook to the Bible* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 372-73. [6]కొన్ని ప్రవచనములు ప్రత్యేకంగా క్రొత్త నిబంధనలో ఉదహరింపబడ్డాయి. (చూడుము యెషయా 7:14 [మత్తయి 1:23 పోల్చి చూడుము]; మలాకీ 4:5 [పోల్చి చూడుము మత్తయి 11:14]; మీకా 5:2 పోల్చి చూడుము మత్తయి 2:6].) [7]ఈ తేదీలు ఎంతో తరచూ చెప్పబడ్డాయి. ఇవి దాదాపు ఖరారు. [8]యోవేలు ప్రవచన కాలం గురించి వేదాంతులలో ఎటువంటి విభేదాలులేవు. [9]ఓబద్యా ప్రవచన కాలం గురించి కూడా వేదాంతులలో ఎటువంటి విభేదాలు లేవు. [10]దానియేలు ప్రకటన గ్రంథాలు అంత్య కాల ప్రవచన గ్రంథాలు. ఇందులోని విషయాలు సారూప్యముగా ఉంటాయి.

[11]ఈ సూచనలు గ్రంథకర్త భావములనుండి వచ్చినవి. సమాచారం వీటినుండి తీసుకో బడింది: John T. Willis, *My Servants the Prophets,* vol. 1 (Abilene, Tex.: Biblical Research Press, 1971), 23-24; Jack P. Lewis, *The Minor Prophets* (Grand Rapids, Mich.: Baker Book House, 1966), 8-9; Samuel Schultz, "Interpreting the Prophets," in *The Literature and Meaning of Scripture,* ed. Morris Inch and C. Hassell Bullock (Grand Rapids, Mich.: Baker Book House, 1981), 103-10. [12]Fee and Stuart, ప్రవక్తలను "నిబంధన మధ్యవర్తులు" అని పిలిచారు. వీరు తమ స్వంత సందేశాన్ని గాకుండా దేవుని సందేశాన్ని అందించారు. ఈ సందేశం వారిదికాదు. మోషే నిబంధన హెచ్చరికలు, వాగ్దానాలను వారు తమ వారికి అందించారు (Fee and Stuart, 184-87). [13]క్రైస్తవ ఆరాధనలో వాయిద్యములను వాయించడం అనేది వాక్య లేఖనాలు ఆమోదించడంలేదు. ఆ విషయాన్ని యిది నిరూపించడంలేదు. [14]Gordon D. Fee and Douglas Stuart, *How to Read the Bible for All Its Worth* (Grand Rapids, Mich.: Zondervan, 2003), 194-97. [15]Lewis, 8-9. [16]Hal Lindsey, *The Late - Great Planet Earth* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1970), 171.